క్లుప్తంగా

న్యాయవాదుల ర్యాలీ



నినాదాలు చేస్తున్న న్యాయవాదులు

హుజూరాబాద్: భారత సైనికులకు సంఘీభావంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని న్యాయవాదులు ర్యాలీ నిర్వహించారు. పాకిస్తాన్ ఉగ్రవాద చర్యలను విరమించుకోవాలని, లేని పక్షంలో భారత ఆర్మీ తగిన రీతిలో జవాబు చెబుతుందన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యతిపతి అరుణ్ కుమార్, ఎర్రోళ్ల రమేశ్, అందె వెంకటేశ్వరరావు, భానుకిరణ్, బాగోతం కుమారస్వామి, నల్ల భూమిరెడ్డి, కంకణాల అమరేందర్‌రెడ్డి, యేంగల లింగమూర్తి, కలకోటి శ్రావణ్, తాళ్లపల్లి కుమార్, జక్కుల శ్రీనివాస్, మోరె కళ్యాణ్, చిదురాల శ్రీనివాస్, బొంగోని హరికృష్ణ, గుర్రాల వెంకట కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌వోసీ ఇప్పించాలని వినతి

హుజూరాబాద్: హుజూరాబాద్‌లో జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్ల స్థలాలకు ఎన్‌వోసీ ఇప్పించాలని కోరుతూ హుజూరాబాద్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కాయిత రాములు, ప్రధాన కార్యదర్శి కామని రవీందర్ శుక్రవారం రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. మంత్రి జర్నలిస్టులకు పంపిణీ చేసిన నివేశన స్థలాలకు నీటిపారుదల శాఖ ద్వారా ఎన్‌వోసీ ఇప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. అనంతరం ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డిని ఆయన చాంబర్ లో కలిసి జర్నలిస్టుల స్థలాల సమస్యను పరిష్కరించాలని కోరారు. ఇటీవల మృతి చెందిన పత్తి విష్ణువర్ధన్ రెడ్డి, బాణాల శ్యాంసుందర్, ముజాహిద్ ఖాన్ కుటుంబాలకు, శాశ్వత అంగవైకల్యం పొందిన జడల చిరంజీవికి రూ.లక్ష చొప్పున సాయం అందజేశారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ)జిల్లా అధ్యక్షులు గాండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు బానిసైతే జీవితం నాశనం



మాట్లాడుతున్న కంది తిరుపతిరెడ్డి

చిగురుమామిడి: యువత డ్రగ్స్‌కు బానిసై జీవితం నాశనం చేసుకోవద్దని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్‌పార్టీ చిగురుమామిడి మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి అన్నారు. శుక్రవారం చిగురుమామిడిలోని శ్రీమహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన డ్రగ్స్ నిర్మూలన ముగింపు సభలో మాట్లాడారు. డాక్టర్లు, ఇంజనీర్లు, పాలకులు, పారిశ్రామిక వేత్తలుగా ఎదగాల్సిన యువత డ్రగ్స్ బారినపడి కుటుంబాల్లో విషాదం నింపుతున్నారని అన్నారు. పట్టణాల నుంచి పల్లెల దాకా డ్రగ్స్ వ్యాప్తిచెందిందని సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు కేడం లింగమూర్తి అన్నారు. పోలీసులు, ఎక్సైజ్ శాఖ అధికారులు, డ్రగ్స్ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ముగింపు సభలో హుస్నాబాద్ జేఏసీ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి, కోఆర్డినేటర్ దేగల సారయ్య, మాజీ ఎంపీపీ కొత్త వినీత, మాజీ జెడ్పీటీసీ గీకురు రవీందర్, తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి చెప్యాల ప్రకాశ్, ఏపీఎం మట్టేల సంపత్, సీసీలు గంప సంపత్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, వెంకటమల్లు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు హరిణి, రజిత, వోఏలు, సీఏలు మహిళలు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు

మానకొండూర్: మండలంలోని దేవంపల్లి గ్రామంలో పశువైద్యాధికారులు శుక్రవారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరవిందరెడ్డి, సుష్మిత, సిబ్బంది విజయలక్ష్మి, మమత, సంధ్యారాణి, కిరణ్, అనిత, కనకయ్య, పోచయ్య, రాజయ్య, మల్లయ్య, కొమురమ్మ, వెంకటయ్య, రైతులు పాల్గొన్నారు.

జమ్మికుంట: మండలంలోని మడిపల్లి గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ముందస్తు టీకాలతో వ్యాధి నివారణ సాధ్యమౌతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రాజ్‌కుమార్, పశువైద్య సహాయకులు బి. రాజు, జగన్మోహన్‌రెడ్డి, ప్రసాద్, రమేష్, అశోక్ రైతులు పాల్గొన్నారు.

పశుగ్రాసం అందజేత



రామడుగు: మండలంలోని షానగర్ గ్రామానికి చెందిన రైతులు శుక్రవారం శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానం వేములవాడ గోశాలకు రెండు ట్రాక్టర్ల పశుగ్రాసం అందజేశారు. గ్రామానికి చెందిన రైతులు గునుకొండ అశోక్ కుమార్, చిరుత వేణుగోపాల్, గోలి మునీందర్, రాజు, మొగుళ్ల సతీష్, పర్లపల్లి రామకృష్ణ, మినుకుల వెంకటేష్, బేతి వినయ్, గునుకొండ ప్రణయ్ ట్రాక్టర్లలో గడ్డి కట్టలను తరలించారు. కాగా రైతులను పలువురు అభినందించారు.

ఇటు శిథిలం.. అటు అసంపూర్తి

మానకొండూర్: మండలంలోని ఆయా గ్రామపంచాయతీ భవనాల్లో విధులు నిర్వహించడానికి అధికారులు, జీపీ సిబ్బంది అవస్థలు పడుతున్నారు. దేవంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం శిథిలావస్థకు చేరుకుంది. ఒకే గదిలో గ్రామ పంచాయతీ కార్యకలాపాలు కొనసాగించడానికి సిబ్బంది అనేక ఇబ్బందులు పడుతున్నారు. జీపీ భవనం ఏళ్ల క్రితం కట్టడం, ఇరుకు గదుల్లో గ్రామ పంచాయతీకి సంబంధించిన వస్తుసామగ్రి నిండి పోయింది. గ్రామసభలు, సమావేశాలు నిర్వహించుకోవడానికి ఇబ్బందులుపడుతున్నారు. ఓ దాత ఇచ్చిన భూమిలో నూతన జీపీ భవన నిర్మాణానికి మూడేళ్ల క్రితం శంకుస్థాపన చేసి సుమారు రూ.20 లక్షలతో పనులు చేపట్టారు. అయితే స్లాబ్ లెవల్ వరకు పనులు పూర్తయ్యాయి. నిధుల లేమితో పనులు నిలిచిపోయాయని, రూ.10 లక్షలు మంజూరైతే భవనం వినియోగంలోకి వస్తుందని గ్రామస్తులు అంటున్నారు. ఉన్న భవనం ఇరుకుగా ఉంది, రికార్డులు వివిధ వస్తువులతో నిండుకుంది. స్థలం లేకపోవడంతో గ్రామ సభలు, పాలకవర్గ సమావేశాలు చెట్ల కింద నిర్వహిస్తున్నారు.



శిథిలావస్థకు చేరుకున్న గ్రామ పంచాయతీ భవనం

పనులు పూర్తి చేయాలి



అసంపూర్తి భవన నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయాలి. ఏనాడో కట్టిన గ్రామ పంచాయతీ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. వానాకాలంలో నీరు లీకేజీ అవుతుంది. ఒకే గదిలో జీపీకి సంబంధించిన వస్తువులు అందులోనే పెడుతున్నారు. స్థలం లేక అధికారులు చెట్ల కింద సమావేశాలు, విధులు నిర్వహిస్తున్నారు.

– కాల్వ తిరుపతి, గ్రామస్తుడు



జీపీ గదిలో పేరుకుపోయిన వస్తువులు



శంకరపట్నం: మండలంలోని కరీంపేట గ్రామంలో నాలుగు రోజులుగా వీధిలైట్లు వెలగడం లేదు. దీంతో గ్రామస్తులు చీకట్లో ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది పట్టించుకోవడం లేదని చిమ్మ చీకట్లోనే కాలం వెళ్లదీస్తున్నామని వాపోతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి వీధి లైట్లకు మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
సుమన్, జీపీ కార్యదర్శి, కరీంపేట
సెల్: 9951832435

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

మానకొండూర్: ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండలంలోని గట్టుదుద్దెనపల్లి శ్రీప్రసన్నాంజనేయస్వామి ఆలయ రాజగోపుర నిర్మాణానికి సీజేఎఫ్ నుంచి నిధులు మంజూరు కాగా శుక్రవారం శంకుస్థాపన చేశారు. రాజగోపుర నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని సూచించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు ఘన పూర్ణకుంభంతో స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో దేవాదాయ అసిస్టెంటు కమిషనర్ ఎన్ సుప్రియ, పరిశీలకులు సత్యనారాయణ, ఫౌండరీ ట్రస్టీలు ఆకుల గోపాల్‌రావు, గర్రెపల్లి శంకర్ లింగం, మార్కెట్ కమిటీ చైర్మెన్ మర్రి ఓదెలు, ఆలయ ఈవో ఎడెవల్లి మారుతి, మాజీ సర్పంచ్ పెంచాల రాజయ్య, నాయకులు కనకం కుమార్, పాండ్రాల కనుకరాజేశం, ఆలయ ఉద్యోగులు ప్రభాకర్‌రెడ్డి, ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.

గన్నేరువరం: మండలంలోని ఖాసీంపేట శ్రీమానసాదేవి ఆలయ సప్తమ వార్షికోత్సవంలో భాగంగా శుక్రవారం అమ్మవారిని ఎమ్మెల్యే దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించి, తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయ చైర్మన్ ఏలేటి చంద్రారెడ్డి, డాక్టర్ బద్దం తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్‌రెడ్డి, నాయకులు అల్లూరి శ్రీనాథ్‌రెడ్డి, కొమ్మెర రవీందర్‌రెడ్డి, ఒగ్గు దామోదర్, భక్తులు పాల్గొన్నారు.



విగ్రహ ప్రతిష్ఠాపనలో అర్చకులు, తదితరులు

అగ్ని భగవానుడి విగ్రహ ప్రతిష్ఠ

ఆలయ వార్షికోత్సవంలో భాగంగా శుక్రవారం అగ్ని భగవానుడి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఆలయ ప్రధాన అర్చకులు పెండ్యాల ఆమర్నాథ్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అలాగే మానసేశ్వరునికి భస్మాభిషేకం, హారతి, మానసాదేవికి లక్ష పుష్పార్చన వంటి పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఆలయ చైర్మన్ చంద్రారెడ్డి, డాక్టర్ బద్దం తిరుపతిరెడ్డి, డైరెక్టర్లు, భక్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకే పంపించండి



శంకరపట్నం: వెంకటేశ్వర్లపల్లిలో బడిబాట



చొప్పదండి: ఆర్నకొండలో...

చిగురుమామిడి: ప్రైవేటు స్కూళ్లకు అధిక ఫీజులు చెల్లిస్తూ ఆర్థికంగా నష్టపోవడం కంటే నైపుణ్యం గల ఉపాధ్యాయులతో ఉత్తమ బోధన, మధ్యాహ్న భోజనం, ఉచిత దుస్తులు, షూ, డిజిటల్ తరగతులు ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని ఉపాధ్యాయులు కోరారు. శుక్రవారం మండలంలోని చిన్నముల్కనూర్‌లో ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ కమిటీ సభ్యులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ప్రాథమిక, జెడ్పీపాఠశాలల ఉపాధ్యాయులు గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో అవగాహన సమావేశం నిర్వహించారు. హెచ్ఎంలు శోభ, శారద, అంగన్‌వాడీ టీచర్లు దొబ్బల మావురవ్వ, గజ్జల మంగ, పూదరి వేణు, బరిగెల సదానందం, మర్రి రాజు, కన్నోజు రేవతి పలువురు విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చొప్పదండి: కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్య అందిస్తున్నామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జీ హెచ్ఎం కానుగంటి రాజమౌళి అన్నారు. శుక్రవారం ప్రభుత్వ పాఠశాలలో వసతుల కల్పన, విద్యా ఫలితాలపై ప్రచారం నిర్వహించారు. అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో బోధన, డిజిటల్ బోర్డుల వినియోగం, గణిత, సైన్స్ టాలెంట్ పరీక్షలు, చెకుముఖి టెస్టులు, ఒలంపియాడ్‌లో ప్రతిభ, క్రీడల్లో విద్యార్థుల ప్రతిభను గ్రామసక్తులకు వివరించారు. పదో తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత, మధ్యాహ్న భోజనం, పాఠ్య పుస్తకాలు, ఇతర వసతులను వివరించారు. తమ్మడి లక్ష్మణ్, మర్రి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం: సర్కార్ బడిలో పిల్లల్ని చేర్పిస్తే మంచి బోధన అందిస్తామని మండలంలోని వెంకటేశ్వర్లపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్ఎం కోటేశ్వర్‌రావు బడిబాట నిర్వహించారు. ప్రాథమిక పాఠశాలలకు ప్రతికూల పరిస్థితులున్నాయని, ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తున్న పిల్లలను వెంకటేశ్వర్లపల్లి ప్రాథమిక పాఠశాలకు పంపించాలని విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు.

సంక్షిప్త వార్తలు

■ అధికారుల తీరుపై నిరసన

శంకరపట్నం: ప్రభుత్వం భూమి ఆక్రమణపై రెవెన్యూ అధికారులు అలసత్వం వహిస్తున్నారని ఆరోపిస్తూ మండలంలోని కేశవపట్నం అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం టీజేఎస్, టీడీపీ నాయకులు ప్లకార్డులతో నిరసన తెలిపారు. మొలంగూర్ గ్రామంలోని సర్వే నంబర్ 703లో భూ సర్వే చేసినప్పటికీ హద్దులు ఏర్పాటు చేయలేదన్నారు. ఈ నెల 20లోపు హద్దులు ఏర్పాటు చేయకుంటే ఆమరణదీక్ష చేపడతామన్నారు.

■ సంప్రదాయాలు కాపాడుకోవాలి

చొప్పదండి: గ్రామాల్లో తరాలుగా వస్తున్న సాంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి అన్నారు. మండలంలోని దేశాయిపేటలో తవ్వకాల్లో శివలింగం, నంది విగ్రహాలు ఇటీవల బయటపడిన నేపథ్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. రాబోయే రోజుల్లో నిర్మించే ఆలయానికి సహకారం అందిస్తానన్నారు. బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

■ వ్యాపారులు రోడ్లపైకి రావొద్దు

గంగాధర: కూరగాయల, ఇతర వ్యాపారులు రోడ్లపైకి వచ్చి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించొద్దని ట్రైనీ ఎస్సై స్వాతి సూచించారు. మండలంలోని మధురానగర్ చౌరస్తాలో పంచాయతీ కార్యదర్శి సులోచన, కారోబార్ భూపతి, ట్రాఫిక్ కానిస్టేబళ్లు, సిబ్బందితో కలిసి వ్యాపారులతో మాట్లాడారు. వాహనాలను రోడ్లపై పార్కింగ్ చేయొద్దని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

■ మహాసభ విజయవంతం చేయాలి

గన్నేరువరం: మండల కేంద్రంలో 11న నిర్వహించే సీపీఐ మహాసభను జయప్రదం చేయాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. గన్నేరువరంలో శుక్రవారం మాట్లాడారు. ప్రజా సమస్యలు, కర్షకులు, కార్మికుల కోసం నిత్యం పోరాటం చేయడానికి సీపీఐ ముందుంటుందన్నారు. మహాసభకు కర్షకులు, హమాలీ కార్మికులు, రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

■ చెక్కులు పంపిణీ

చిగురుమామిడి: మండలంలోని ఇందుర్తి గ్రామంలో శుక్రవారం ముఖ్యమంత్రి సహాయనిధి కింద చెక్కులు పంపిణీ చేశారు. ఆరుగురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొడిగె పర్శరాములు తెలిపారు.

■ చికిత్స పొందుతూ యువతి మృతి

ఇల్లందకుంట: పెళ్లి చేసుకోవడం ఇష్టం లేక యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఇల్లందకుంట మండలంలో జరిగింది. పోలీసుల వివరాలు.. మండలంలోని శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన మేకల కవిత (19)కు కొన్నిరోజులుగా పెళ్లి సంబంధాలు చూస్తున్నారు. కాగా, ఆమెకు ప్రస్తుతం పెళ్లి చేసుకోవడం ఇష్టం లేదు. ఈక్రమంలో గురువారం తన ఇంట్లో పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం జమ్మికుంటలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. మృతురాలి తండ్రి సారయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

హుజూరాబాద్: హుజూరాబాద్ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ శ్రీని వాస్‌గౌడ్ శుక్రవారం ప్రకటనలో తెలి పారు. పట్టణం, బోర్నపల్లి,కొత్తపల్లి, తుమ్మనపల్లి ప్రాంతాలలో ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలన్నారు.

శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు, కాచాపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్లలో మరమ్మతులు చేపడుతున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ రఘు తెలిపారు. మండలంలోని కొత్తగట్టు, కాచాపూర్, రాజాపూర్, లింగాపూర్, కల్వల గ్రామాల్లో శనివారం ఉదయం తొమ్మిదిన్నర నుంచి పదకొండున్నర గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

బాధ్యతలు స్వీకరణ



పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎస్సైలు వివేక్, క్రాంతి

తిమ్మాపూర్: తిమ్మాపూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా జి. సదన్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సీసీఎస్ విభాగంలో సీఐగా పనిచేసిన సదన్ కుమార్, తిమ్మాపూర్‌కు బదిలీపై వచ్చారు. బాధ్యతల స్వీకరణ సందర్భంగా ఎల్ఎండీ ఎస్ఐ వివేక్, ప్రొబెషనరీ ఎస్ఐ క్రాంతి కుమార్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. సదన్ కుమార్ గతంలో సిరిసిల్ల, వరంగల్, కరీంనగర్ జిల్లాల్లోని వివిధ పోలీస్ స్టేషన్‌లతో పాటు హుస్నాబాద్, కాటారం వంటి ప్రాంతాల్లో విధులు నిర్వహించారు. తిమ్మాపూర్‌లో నేరాల నివారణ, ప్రజల భద్రతకు ప్రాధాన్యమిస్తూ పనిచేస్తానని సదన్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక పోలీస్ సిబ్బంది, ప్రజల సహకారంతో ప్రాంతంలో శాంతి భద్రతలను మెరుగుపరచడమే తన లక్ష్యమన్నారు. సదన్ కుమార్ నియామకం తిమ్మాపూర్ ప్రాంతంలో సమర్థవంతమైన పోలీస్ వ్యవస్థకు ఊతం ఇస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యేకు వినతి

హుజూరాబాద్: హుజూరాబాద్ కోర్టు సముదాయంలో అదనపు కోర్టు ఏర్పాటుకు కృషి చేయాలని కోరుతూ శుక్రవారం ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి హుజూరాబాద్ బార్ అసోసియేషన్ సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... విషయాన్ని సీఎం, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు అరుణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రమేష్, న్యాయవాదులు మోరె కళ్యాణ్ పాల్గొన్నారు.

సన్మానం

జమ్మికుంట: పట్టణంలోని గుల్జార్ మసీద్‌లో పట్టణానికి చెందిన గుల్జార్ మసీద్ అధ్యక్షుడు ఎంఏ హుస్సేన్, ఎండీ హబీబ్‌లు హజ్‌యాత్రకు వెళ్తున్న సందర్భంగా మసీద్ కమిటీ, ముస్లింలు శుక్రవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బిజిగిరిషరీఫ్ దర్గా కమిటీ అధ్యక్షుడు ఎండీ ఇక్బాల్, మాజీ కోఆప్షన్ సభ్యుడు అంకూషావళి, నసీరొద్దీన్, అబ్బాస్‌తోపాటు ముస్లింలు పాల్గొన్నారు.

'ఉపాధి' పనుల పరిశీలన



ఇల్లందకుంట: ఉపాధిహామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో పుల్లయ్య అన్నారు. మండల కేంద్రంలో ఉపాధి పనులను శుక్రవారం పరిశీలించారు. పని ప్రదేశంలో కూలీలకు కల్పిస్తున్న వసతులపై ఆరా తీశారు. ఎండల కారణంగా పనిప్రదేశాల్లో తాగునీరు, వడదెబ్బ తగలకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు. గ్రామాల్లోని నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

నల్ల బ్యాడ్జీలతో జర్నలిస్టుల నిరసన



జమ్మికుంట: వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టులు



శంకరపట్నంలో సీనియర్ అసిస్టెంట్‌కు...

జమ్మికుంట: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం జమ్మికుంట టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనంజయరెడ్డి ఇంటిలో పోలీసుల సోదాలను ఖండించారు. అనంతరం తహసీల్దార్ సీహెచ్ రాజుకు వినతిపత్రం అందించారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు నర్సిని శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టులు నసీరొద్దీన్, రఘుపతి మాట్లాడుతూ.. సెర్చ్ వారెంటు లేకుండా సోదాలు, దాడులు నిర్వహించడం పత్రిక స్వేచ్ఛను హరించడమేనని, నిజాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్తున్న జర్నలిస్టులను ఏపీ ప్రభుత్వం అదుపులో పెట్టుకోవాలనుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. సీనియర్ జర్నలిస్టులు అకినపల్లి సంపత్, అన్వర్, ఏబూషి శ్రీనివాస్, రఘుబాబు, కొలకాని రాజేందర్, కొండల్‌రెడ్డి, యూసుఫ్, రవి, కుమారస్వామి, అశోక్‌గౌడ్, శ్రీనివాస్, అంకూస్, రషీద్, రంజిత్, మహేశ్, కొండ విజయ్, సదానందం, రాజేష్, పెరుమండ్ల రవి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం: ఏపీ పోలీసుల తీరును నిరసిస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట శంకరపట్నం జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. ఏపీ ప్రభుత్వం పోలీసులతో అక్రమంగా దాడులు చేయించడం సరికాదని నినాదాలు చేశారు. పత్రికా స్వేచ్ఛను అణిచివేయడం సరికాదన్నారు. ప్రెస్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు చేస్తామన్నారు. తహసీల్దార్ రమేశ్‌బాబు అందుబాటులో లేకపోవడంతో సీనియర్ అసిస్టెంట్‌కు వినతి పత్రం అందజేశారు. సమావేశంలో ప్రెస్‌క్లబ్ సలహాదారు కొరిమి వెంకటస్వామి, గౌరవ అధ్యక్షుడు గోపు శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షుడు కోరెం శ్రీనివాస్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి బూర్ల వెంకటేశ్, దాడుల వ్యతిరేఖ కమిటీ కన్వీనర్ దేవునూరి రవీందర్, బాధ్యులు కొరిమి సంతోష్, తాళ్లపల్లి సాగర్, పల్లె స్వరూప, కిరణ్, ప్రణదీప్, రంజిత్, సుధాకర్, అనిల్, రాకేశ్, సుధీర్, అనిత్, గట్టయ్య, సురేశ్,పోచయ్య, మొలుగూరి తిరుపతి పాల్గొన్నారు.

ఉద్యోగాలకు 'అల్ఫోర్స్' విద్యార్థుల ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న రవీందర్‌రెడ్డి

కరీంనగర్‌టౌన్: కరీంనగర్‌లోని అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో గతనెలలో నిర్వహించిన ప్లేస్‌మెంట్స్‌లో మెడికో హెల్త్ కేర్ సొల్యూషన్స్ కంపెనీకి తొమ్మిది మంది విద్యార్థులు ఎంపిక అయినట్లు కళాశాల కరస్పాండెంట్ వి.రవీందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఉద్యోగాలకు ఎంపికైన నాగలక్ష్మి, వైశిత, గౌతమి, సాయి కీర్తన, హరిణి, సింధుజ,శ్రీ లాస్య, అస్రామహవీష్, షేక్ షిరీన్‌ను అభినందించారు. కళాశాలలో నిర్వహించిన వివిధ రకాల నైపుణ్య కార్యక్రమాలు తమ విద్యార్థినులు ట్రైనీ ఇన్ రెవెన్యూ మేనేజ్‌మెంట్ ప్రాసెస్ అసోసియేట్స్‌గా ఎంపిక కావడానికి ఉపయోపగడ్డాయని అన్నారు. హెల్త్ కేర్ సొల్యూషన్స్‌లో ఉద్యోగం రావాలంటే కమ్యూనికేషన్స్ స్కిల్స్ మీద పట్టు చాలా అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, టీపీవో, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

హిందూ ఏక్తాయాత్ర పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

రామడుగు: జిల్లా కేంద్రంలో 22న నిర్వహించే హిందూ ఏక్తా యాత్ర పోస్టర్‌ను బీజేపీ నాయకులు శుక్రవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఏక్తా యాత్ర కార్యక్రమానికి ప్రజలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేకల ప్రభాకర్‌యాదవ్, జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్, మండల ప్రధాన కార్యదర్శి పోచంపల్లి నరేష్, నాయకులు అంబటి నర్సింగరావు, కల్లెం శివ, కారుపాకల అంజిబాబు, బద్దం లక్ష్మారెడ్డి, జిట్టవేని అంజిబాబు, కట్ట రవీందర్, వడ్లూరి రాజేందర్ పలువురు పాల్గొన్నారు.

చొప్పదండి: ఈ నెల 22న కరీంనగర్‌లోని వైశ్య భవన్ నుంచి ప్రారంభమయ్యే హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు మావురం మహేశ్ కోరారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో మాట్లాడారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు యాత్రలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, గొల్లగట్టయ్య, విలాసాగరం అంజయ్య, కళ్యం జగన్మోహన్ రెడ్డి, ఒల్లాజి వెంకటస్వామి, దామెర మధుసూదన్ రెడ్డి, జక్కుల శంకర్, పెద్ది వీరేశం, బద్దెనపల్లి రాజేందర్, ఆమనగంటి మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

హుజూరాబాద్: పట్టణంలోని జమ్మికుంట రోడ్డులో కన్యాకపరమేశ్వరి ఆలయ సమీపంలో శుక్రవారం రాత్రి జరిగిన ప్రమాదంలో యువకుడు గాయాలపాలయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాలు.. సిర్సపల్లి గ్రామానికి చెందిన వరికుప్పల యాదగిరి బైక్‌పై స్వగ్రామానికి వెళ్తుండగా వాహనం అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈప్రమాదంలో యాదగిరి తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే 108లో క్షతగాత్రుడిని హుజూరాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.